RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | శనివారం | 27.7.2024
సంపుటి : 1 | సంచిక : 332 | పేజీలు : 4 | వెల : రూ. 5/-

## 'కాంగ్రెస్ కోసం పని చేశాం.. మేమెందుకు పదవులు అడగొద్దు'

హైదారాబాద్, (ప్రభాత సూర్యుడు) : నామినేటెడ్ పదవుల్లో మహిళ రిజర్వేషన్‌పై ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించినట్లు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు తెలిపారు. శుక్రవారం నాడు

మిగతా 2లో...

## ప్రధాని అధ్యక్షతన 'నీతి ఆయోగ్' సమావేశం




న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 'నీతి ఆయోగ్' 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శనివారం నాడు జరుగనుంది. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని శుక్రవారంనాడు ఒక అధికార

మిగతా 2లో...

## ధరణిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



హైదరాబాద్,(ప్రభాత సూర్యుడు) : ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ధరణిపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, సునీల్, సీఎస్ ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులపై చర్చించారు.

ఈ సమావేశంలో ధరణిపై పలు అంశాలపై సీఎం రేవంత్ సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సవరణలపై కొత్త సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని సూచించారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని ముఖ్యమంత్రి తెలిపారు.


## అది గ్యాస్, ట్రాష్ కాదా? కేసీఆర్‌కు మంత్రి జూపల్లి సూటి ప్రశ్న



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా ట్రాస్..

2లో

## 'నేమ్‌పేట్ల' అంశంపై సుప్రీంకోర్టు మధ్యంతర స్టే పొడిగింపు



న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు) శివభక్తులైన కన్విరియాలు ఏటా చేపట్టే కావడి యాత్ర మార్గంలో తినుబండా రాల దుకాణాల వద్ద యజమానుల పేర్లు ప్రదర్శించాలంటూ ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాలపై ఇచ్చిన 'మధ్యంతర స్టే'ను సుప్రీంకోర్టు శుక్రవారం నాడు పొడిగించింది. తదుపరి విచారణ ను ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు జారీ చేసిన నేమ్‌ప్లేట్ల ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై జూలై 22న విచారణ

మిగతా 2లో...

## ప్రజలే బీఆర్ఎస్‌ను చీల్చిచెండాడారు



నల్గొండ, (ప్రభాత సూర్యుడు) : భవిష్యత్తులో బడ్జెట్‌ను చీల్చి చెండాడుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. "నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదు" అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. "నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్" అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటువైపు అడుగులు పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంలో పది రోజుల్లో ట్రయల్ రన్ ఉంటుందని, డిసెంబర్‌లోపు కాల్వల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుంచి మిషన్ బేరింగ్ వచ్చే నెల 10న వస్తుందన్నారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం

2లో

## కాళేశ్వరం పూర్తికి రూ.1.47 లక్షల కోట్లు కావాల్సిందే..!!



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : కాళేశ్వరంప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రుణాలు తీసుకున్నారనితెలంగాణమంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్ట్‌ల విషయంలో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తోంది. ఓ వైపు మీడియా ముందు కొచ్చి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటేఇందుకు కౌంటర్‌గా మంత్రులుమీడియా,సోషల్ మీడియావేదికగాఓరేంజ్‌లో ఇచ్చిపడేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శుక్రవారం మంత్రి ఉత్తమ్ పవర్

2లో

## రెడ్ బుక్ తెరవకముందే ఢిల్లీలో గగ్గోలు

## జగన్‌పై లోకేష్ ఎద్దేవా




అమరావతి, (ప్రభాత సూర్యుడు) : ఏపీ అసెంబ్లీ సమా వేశాలు నేటితో ముగియనున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీ చివరి రోజు కావటంతో విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌కు వినతులు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం నాడు లోకేష్‌ను పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు కలిశారు. ఈ సందర్భంగా తమ తమ బయోడేటాలు మంత్రికి ఆశావాహులు అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం

2లో

## పత్తాలాట మాకు రాదు

### ఆ రెండు పార్టీలకే వస్తాయన్న జగ్గారెడ్డి



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై హస్తం నేతలు మండిపడుతు న్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో హైదరాబాద్‌కు ఎన్ని నిధులు ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం నాడు గాంధీభవన్‌లో

మిగతా 2లో...

# సంపాదకీయం

## కన్వర్ యాత్రలో ఆహార రాజకీయం!

చాలా సంవత్సరాలుగా నేను 'ఎలెక్షన్స్ ఆన్ మై ప్లేట్' అనే ఒక టీవీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాను. రుచికరమైన వైవిధ్యభరిత ఆహార పదార్థాల గురించి నివేదనతో సహా ఎన్నికల ప్రచార పోకడలను సవివరంగా చూపిం చే, వ్యాఖ్యానించే టీవీ షో అది. వాస్తవంగా ఆహారమే ఆ కార్యక్రమం ప్రధాన ఆకర్షణ. కారణం చెప్పాలా? భారతదేశ అద్భుత ఆహార వైవిధ్యా నికి సాటిరాగల దేశమేదీ ప్రపంచంలో లేదు కదా. మరి ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ పోలీసులు కన్వర్ యాత్ర సమయంలో ఆహార నిఘా (పోలీసింగ్) కు పాల్పడుతున్నారు! ఇది భారతీయ అస్తిత్వ విశిష్టతగా భావించేదాన్ని దెబ్బతీయడమే కాదూ? భారతీయ ఆహారం భారతీయ జీవన పరిమళం. దక్షిణ భారతావనిలో ఉన్న మదురై వెళ్లండి. ఉత్కృష్ట ఆలయ శిల్పానికి దర్పణమైన మీనాక్షిపురం కోవెల సమీపంలోనే అమ్మాస్ కిచెన్ అనే ఒక అద్భుత భోజనశాల ఉన్నది. చెట్టినాడ్ మాంసాహారం, పీతల ఆమ్లెట్, కుందేలు మాంసాన్ని ఆస్వాదించాలంటే ఆ కిచెన్‌కు వెళ్లాల్సిందే. అటువంటి కమ్మని వంటకాలు మదురైలో కాక మరెక్కడ లభిస్తాయి? జైపూర్ పాత బస్తీలో మూడు అంతస్తుల రెస్టారెంట్ ఒకటి ఉన్నది. ఇప్పటికి చాలా తరాలుగా ఒక ముస్లిం కుటుంబమే దానిని నిర్వహిస్తోంది. చవులూరించే మొగలాయి వంటకాలు అక్కడ కాక మరెక్కడ మీకు ఎక్కడ లభ్యమవుతాయి? ఆ పురాతన హెూటల్ ఒక 'శుద్ధ' శాకాహార భోజనశాల పక్కనే ఉందని నేను చెప్పి తీరాలి. పూణే–సోలాపూర్ హైవేలో జై తుల్జా భవాని అనే పేరు గల ధాబా ఒకటి ఉన్నది. పరిమళ భరితమైన మటన్ వంటకాలకు అది పెట్టింది పేరు. ఆ ధాబాను నిర్వహిస్తున్న కటుంబం ధంగార్లు అనే ఒక ఓబీసీ సామాజిక వర్గానికి చెందినది. అమితమైన మత నిష్ఠ గల కుటుంబమది. అయినా ఆ కుటుంబ సభ్యులం దరికీ మాంసాహారమే నిత్య ఆహారం. ఆంధ్రాకు వెళదాం. విజయవాడ నడి బొడ్డున అర డజన్ రకాల ఆంధ్ర బిర్యానీలను విక్రయించే ఒక స్టాల్ ఉంటుంది. మీరు ఆ స్టాల్‌కు వెళ్లితే దాని పక్కనే ఉన్న ఒక ఇడ్లీ–దోశ జాయింట్ మిమ్ములను తప్పక ఆకర్షిస్తుంది. అద్భుతమైన పాకనాడు మన భారతావని. ఆహార భారతంలో మీకు ఎల్లెడలా శాంతియుత సహజీవ నమే కనిపిస్తుంది. ఒక రెస్టారెంట్ ఘనతను దాని యజమాని పేరునుబట్టి కాకుండా అది వడ్డించే వంటకాల నాణ్యత ఆధారంగా మాత్రమే ఆస్వాదకులు నిర్ణయిస్తారు, గుర్తు పెట్టుకుంటారు. అయినా కన్వర్ యాత్రా మార్గంలో రోడ్డు పక్క రెస్టారెంట్‌లు తమ యజమాని పేరు ఉన్న బోర్డు (నేమ్ ప్లేట్) ఉండి తీరేలా చూడాలని ఉత్తరప్రదేశ్ పోలీసులను యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం 'ఆదేశించింది'! ఇది, ఉద్దేశపూర్వకంగా పౌర సమాజంలో మతపరమైన విభేదాలను రగుల్కొల్పే నిర్ణయమే కాదూ? యాత్ర మార్గం పొడవునా శాంతి భద్రతలకు ఎటువంటి భంగం కలుగకుం డా జాగ్రత్త వహించేందుకే ఆ ఆదేశాన్ని జారీ చేసినట్టు యోగి సర్కార్ సమర్థించుకుంటోంది. ఇంతకంటే కపటం మరేమైనా ఉంటుందా? కన్వర్ యాత్ర ఈ నాటిదా? ఏ నాటి నుంచో జరుగుతున్న తీర్థయాత్ర కదా అది. అయితే యాత్రికుల ఆహార అలవాట్ల విషయమై అది ఎన్నడూ ఇబ్బందుల్లో పడలేదు. ఇప్పుడు యోగి ప్రభుత్వ వివక్షాపూరిత ఆహార రాజకీయాల కారణంగానే అది వివాదాస్పదమయింది. అనవసర సమస్యల నెదుర్కొంటోంది. రెస్టారెంట్లు, ధాబాలు తమ యజమాని పేరును ఎందుకు ప్రదర్శించాలి? సామాజిక వేర్పాటుతనాన్ని రెచ్చగొట్టేందుకే యోగి సర్కార్ ఆ ఆదేశాన్ని జారీ చేసింది. ఒక నిర్దిష్ట మతం వారిని ప్రత్యేకంగా సూచిం చేందుకే ఆ ఆదేశం. ఆ మతస్థులు ముస్లింలు అని మరి చెప్పనవసరం లేదు. ముస్లిం మతస్తుల నిర్వహణలోని తినుబండారాలలో యాత్రికులు ఏమీ కొనకుండా నిరోధించేందుకే ఆ నిర్ణయం తీసుకున్నారు. ఇది ఎటువంటి మినహాయింపులు లేని సామాజిక వివక్ష, సందేహం లేదు. మతపరమైన చీలికలు సృష్టించడమే దీనివెనుక ఉన్న ఉద్దేశం. యాత్రికు లు వాంఛించని, వారి మతవిశ్వాసాలకు విరుద్ధమైన ఆహార పదార్థాలను సరఫరా చేయాలని ఏ వ్యాపారి అభిలషిస్తాడు? వ్యాపారి అనేవాడు మతపరమైన కారణాలతో వినియోగదారులను పోగొట్టుకుంటాడా? సరే, సామాజిక మాధ్యమాలు కన్వర్ యాత్రలో ఆహార రాజకీయాన్ని మరింత హానికరం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ముస్లింల యాజమాన్యంలోని రెస్టారెంట్లు 'అపరిశు భ్రమైనవని', 'అనారోగ్యకరమైనవని' ఆ అధునాతన మాధ్యమాలలో ఎందరో ఘోషిస్తున్నారు. ఇదొక శుద్ధ అబద్ధం. ఇది నిస్సిగ్గుగా మతతత్వాన్ని ప్రదర్శించడమే. అటువంటి అభిప్రాయాలు వ్యక్తం చేసిన వారు ముస్లింల పట్ల ఎంత దురభిప్రాయంతో ఉన్నారో వెల్లడవు తుంది. ఈ సందర్భంగా ఒక సమాంతర విపరీత ఉదంతాన్ని పేర్కొనడం సముచితంగా ఉంటుంది. అది కొవిడ్ ఉపద్రవ కాలంలో సంభవించింది. దేశ రాజధానిలో తబ్లీఘి జమాత్ సమావేశాలు జరిగాయి. సరిగ్గా అదే సమయంలో కొవిడ్ కేసులు అంతు లేకుండా పెరిగాయి. ఇంకేముంది, మతోన్మాదులకు ఒక సాకు దొరికింది. తబ్లిఘి ముస్లింలే కరోనా విలయాన్ని వ్యాపింపచేస్తున్నారనే ఒక అపప్రథను పుట్టించారు! ఆ ప్రపంచవ్యాప్త మహమ్మారికి ముస్లింలే కారణమంటూ విషప్రచారం జరిగింది. ముస్లింలు అందరినీ లక్ష్యం చేసుకున్న ఆ తప్పుడు ప్రచారం ఆ విపత్కాలంలో చాలా ప్రభావదాయకంగా పరిణమించింది. ఎంతగా అంటే వీథుల్లో తోపుడు బండ్లపై కూరగాయలు అమ్ముకునే ముస్లిం విక్రేతలను ఊరూ, వాడలోనూ, బస్తీలు, కాలనీలలోనూ బహిష్కరించడం జరిగింది. కన్వర్ యాత్ర వివాదంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం శీఘ్రగతిన, సకాలంలో జోక్యం చేసుకుని ఉండకపోతే కొవిడ్ కాలంలో సంభవించిన దుష్పరిణామ మే ఇప్పుడూ వాటిల్లి ఉండేదనంలో సందేహం లేదు. ఆ హిందూ తీర్థయత్ర మార్గంలో ఉన్న రెస్టారెంట్లు తమ యజమానులు, నిర్వాహకుల, సిబ్బంది పేర్లను ప్రదర్శించాలనే ఆదేశం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, దేశ పౌరుల ప్రాథమిక హక్కులను, వ్యక్తిగత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఉల్లం ఘించడమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం ఎంతైనా ముదావహం.

## అది గ్యాస్, ట్రాష్ కాదా?.. కేసీఆర్‌కు మంత్రి జూపల్లి సూటి ప్రశ్న

గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని.. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... 2023లో రెండు లక్షల తొంభై వేల కోట్లు ఖర్చు చేసినట్టు కేసీఆర్ ప్రజలకు చూపించారని.. ఆదాయాన్ని ఎక్కువగా చూపించి ప్రజలను మోసం చేసినప్పుడు.. అది గ్యాస్, ట్రాష్ కాదా? అని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ బడ్జెట్‌లో 25 శాతం వ్యవసాయానికి ఖర్చుపెడితే.. 15 శాతం గత ప్రభుత్వం అప్పులు తీర్చడంలోనే సరిపోతుందని తెలిపారు. కేసీఆర్ అమల్లోకి తెచ్చిన రైతు బంధుని రైతు భరోసాగా మార్చి కొనసాగిం చామన్నారు. రైతు పండించిన ధాన్యానికి అదనంగా 500 రూపాయిలు బోనస్ ఇచ్చామన్నారు. ఏడు నెలలకే తాము 30,000 కోట్ల అప్పు తెచ్చామని కేసీఆర్ మాట్లాడుతున్నారని.. తాము తెచ్చిన అప్పు బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చడానికే సరిపోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. "అసెంబ్లీకి కేసీఆర్ ఇన్నిరోజులు ఎందుకు రాలేదు? అంత గర్వమా? కేసీఆర్ కన్నా రేవంత్ రెడ్డిది చిన్న వయసు కాబట్టి ఆయన ముందు అసెంబ్లీలో కూర్చోవడానికి కేసీఆర్‌కు చిన్న చూపా?" ప్రశ్నల వర్షం కురిపించారు. ఆరు గ్యారంటీలు కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నప్పటికీ కేసీఆర్ తమపై విమర్శలు చేస్తూన్నారని మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజలే బీఆర్ఎస్‌ను చీల్చిచెండాడారు

చేశారు. కాగా.. తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేసీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే... సభలో బడ్జెట్ ప్రసంగం ముగింపు రెండు నిమిషాల ముందే బయటకు వచ్చిన కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేతగా తొలిసారి మాట్లాడారు. దాదాపు పదేళ్ల తర్వాత కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వృత్తి కార్మికులను వంచించిందని విమర్శించారు. బడ్జెట్ అంతా ట్రాష్. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని దుయ్యబట్టారు. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో పారిశ్రామిక పాలసీ లేదని.. ఐటీ పాలసీ లేదని అన్నారు. పేదలకు సంబంధించి ఈ సర్కారుకు ఓ పాలసీ అంటూ లేదన్నారు. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదన్నారు. ఎవరి బడ్జెట్ అనేది విశ్లేషణలో తెలుస్తుందని.. భవిష్యత్తులో దీన్ని చీల్చి చెండాడతామంటూ మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు.

## ప్రధాని అధ్యక్షతన 'నీతి ఆయోగ్' సమావేశం

ప్రకటన వెలువడింది. "వికసిత్ భారత్‌ఏ2047" అనే థీమ్‌తో, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించడంపై ఈ సమావేశం దృష్టి సారించ నుంది. వికసిత్ భారత్ ఏ2047 విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై సమావేశం చర్చిస్తుందని ఆ ప్రకటన తెలిపింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర సహకారాన్ని వేగవంతం చేయడం, గ్రామీణ –పట్టణ జనాభా జీవన ప్రమాణాలను పెంచేందుకు తీసు కోవాల్సినచర్యలపై నీతిఆయోగ్‌సమావేశంలో చర్చించనున్నారు. 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ జీడీపీతో భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలనే లక్ష్యాన్ని భారత దేశం నిర్దేశించుకుంది. 2047నాటికి ఈ లక్ష్యం సాధించ డానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొలా బొరేటివ్ అప్రోచ్ ఉండేలా నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం చర్చించి, ఈ విజన్ సాకారానికి రోడ్ మ్యాప్‌ను రూపొందించనుంది. 2023 డిసెంబర్ 27–29 మధ్య జరిగిన 3వ చీఫ్ సెక్రటరీల జాతీయ సదస్సులో చేసిన సిఫారసులపై కూడా నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. నాటి సదస్సులో చర్చకు వచ్చిన సైబర్ సెక్యూరిటీ, ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ అండ్ బ్లాక్స్ ప్రోగ్రామ్, రోల్ ఆఫ్ స్టేట్, ఎఐ ఇన్ గవర్నెన్స్ అంశాలపై కూడా స్పెషల్ సెషన్స్ నిర్వహించనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించే నీతి ఆయోగ్ సమావేశంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, ఎక్స్ అఫిసియో మెంబర్లు, ప్రత్యేక ఆహ్వానితులుగా కేంద్ర మంత్రులు, వైస్ చైర్మన్, నీతి ఆయోగ్ సభ్యులు పాల్గొనున్నారు.

## 'కాంగ్రెస్ కోసం పని చేశాం.. మేమెందుకు పదవులు అడగొద్దు'

గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంభ ఆదేశాలతో ఈ నెల 29న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ గురించి ధర్నా చేస్తున్నా మన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. నామినేటెడ్ పోస్టులలో మహిళ కాంగ్రెస్ నుంచి ఎవ్వరికీ అవకాశం ఇవ్వలేదని అన్నారు. ఈసారి సీఎం రేవంత్ రెడ్డి తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలురాహుల్ గాంధీ, సోనియా గాంధీ అపాయింట్మెంట్ ఆడిగామన్నారు. అపాయింట్మెంట్ ఇవ్వగానే మహిళల హక్కుల కోసం వాదన వినిపిస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళ హక్కులను కాలరా దని మండిపడ్డారు. పెరిగిపోతున్న ధరలు,చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇండియా కూటమి గెలిస్తే మహిళలకు పెద్ద పీట వేసే వారన్నారు. బీజేపీ ప్రభుత్వంలో అరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు. ఎనిమిదేండ్ల అమ్మాయి నుంచి 60 ఏండ్ల మహిళ వరకు రక్షణ లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఆర్థిక భరోసా లేదని విమర్శించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళ కాంగ్రెస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలను కలిసి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. తమకు పదవులు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. "పార్టీ కోసం పని చేశాం.. మేమెందుకు పదవులు అడగొద్దు" అని కాంగ్రెస్ నేత సునీతారావు ప్రశ్నించారు.

## కాళేశ్వరం పూర్తికి రూ.1.47 లక్షల కోట్లు కావాల్సిందే..!!

పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. కాగ్ ప్రకారం కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.1.47 లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని తెలిపారు. అన్ని పంపులు రన్ చేస్తే కరెంట్ బిల్లే రూ.10 వేల కోట్లు అవుతుందని తేల్చిచెప్పారు.ఏడాదికి కాళేశ్వరంపై రూ.15 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు. అన్ని మోటార్లు రన్ చేస్తే వ్యయం ఇంకా పెరుగుతుందన్నారు. 93 వేల ఎకరాల ఆయకట్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చే చేశారని అన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇరిగేషన్‌కు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఎక్కువ ఖర్చయితే.. ఎక్కువ కమీషన్లు వస్తాయని ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టును నిలిపేశారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని BRS ఆరోపిస్తుందని చెప్పారు. మేడిగడ్డ కూలినప్పుడు కూడా BRS ప్రభుత్వమే ఉందని వివరించారు. మేడిగడ్డ పిల్లర్లు 6 అడుగుల లోపలికి కుంగాయ న్నారు. నాసిరకంగా నిర్మించడంతోనే కుంగిందని NDSA రిపోర్టులో ఉందని తెలిపారు. అక్టోబర్ 21వ తేదీన బ్యారేజీ కుంగిందని.. .కాంగ్రెస్ డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. మేడిగడ్డ దగ్గర ఎవరో బాంబులు పెట్టినట్లు FIRకు ఫైల్ చేశారని చెప్పారు. బ్యారేజీ కుంగినా మాజీ సీఎం కేసీఆర్ నోరు మెదపలేదని మండిపడ్డారు. పూర్తిసామర్థ్యంతో పంపింగ్ చేస్తే.. ఏదైనా ప్రమాదం జరిగితే.. మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భద్రాచలం కూడా కొట్టుకుపోతుందని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏ సలహా మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు తెరిచామని వివరించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వమే నీళ్లను వదిలిందని తెలిపారు. డీపీఆర్‌లోని అంశాలను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదన్నారు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని చెప్పారు. ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరని అన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## పత్తాలాట మాకు రాదు.. ఆ రెండు పార్టీలకే వస్తాయన్న జగ్గారెడ్డి

మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ నిన్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిందని అన్నారు. బడ్జెట్‌లోహైదరాబాద్‌కు భారీ నిధులు కేటాయించారన్నారు.

వాస్తవానికి దగ్గరలో బడ్జెట్...

హైదరాబాద్ సేఫ్‌గా ఉండాలని కోరుతూ నిధులు ఇచ్చారని తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీలే, వాటర్ బోర్డు, మెట్రోలకు, హైడ్రాకు నిధులు ఇచ్చారని తెలిపారు. వ్యూహాత్మకంగానే జంటనగరాల అభివృద్ధికి నిధులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్‌లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దగ్గరలో నిన్నటి బడ్జెట్ ఉందన్నారు. కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తా, మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తా అని గప్పాలు కొట్టిండు అని అన్నారు. ఓల్డ్ సిటీ లో మౌలిక వసతులు లేవని తెలిపారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు.

## రెడ్ బుక్ తెరవకముందే ఢిల్లీలో గగ్గోలు.. జగన్‌పై లోకేష్ ఎద్దేవా

శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇంకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్ళిపోయారన్నారు. రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పించారంటూ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ రెండు మీడియా సమావేశాలు పెడితే... 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో ఐదు మీడియా సమావేశాలు పెట్టారని చెప్పుకొచ్చారు. జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం కదా అని అన్నారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా వివరిస్తామని తెలిపారు. వైసీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతలు తిట్టరని.. జగన్ కుటుంబ సభ్యుల్ని అగౌరవపరచరని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## 'నేమ్‌పేట్ల' అంశంపై సుప్రీంకోర్టు మధ్యంతర స్టే పొడిగింపు

జరిపిన అత్యున్నత న్యాయస్థానం 'మధ్యంతర స్టే'కు అదేశాలిచ్చింది. పేర్లను బహిర్గతం చేయమని ఎవరినీ బలవంతం చేయలేమని పేర్కొంది. దీనిపై యూపీ, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు తమ స్పందన తెలియచేయాలని ఆదేశించింది. తాజాగా జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్‌వీ భట్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం మధ్యంతర స్టేను పొడిగించింది. "మా తీర్పు చాలా స్పష్టంగా ఉంది. పేర్లను బహిర్గతం చేయమని ఎవరినీ బలవంతం చేయలేం. ఎవరైనా స్వచ్ఛందంగా పేర్లు రాసేందుకు ముందుకు వస్తే వారిని అడ్డుకోం. అయితే ఎవరినీ పేర్లు రాయమని బలవంతం చేయకూడదు. ఆ ఉద్దేశంతోనే మేము స్టే ఇచ్చాం" అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు దాఖలు చేసే ప్రత్యుత్తరాలపై తమ స్పందనలు నివేదించేం దుకు పిటిషన్లర్లను అనుమతిస్తున్నారని పేర్కొంటూ విచారణను ఆగస్టు 5కు వాయిదా వేసింది. కాగా, నేమ్‌పేట్ల ఆదేశాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంతమఅఫిడివిట్‌లో సమర్థించుకుంది. కన్వర్ యాత్ర శాంతియుతంగా పూర్తయ్యేందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరణ ఇచ్చింది.



## ఉపాధ్యాయులను భర్తీ చేయించాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం

**జఫర్గడ్, (ప్రభాత సూర్యుడు)** :మండలం లోని తమ్మడపల్లి జి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరిపడ ఉపాధ్యాయులను భర్తీ చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి %ౘ% స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలుసుకుని వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రంలో ప్రస్తుతం పాఠశాలలో 100మంది విద్యార్థులు చదువుతుండగా పీజీ హెచ్ఎం ప్రమోషన్ ద్వారా కోరుకొని రాలేదని, అలాగే పి .ఈ. టీ పోస్ట్ ను పి.డి గాఅప్ గ్రేడ్ చేసి భర్తీ చేయలేదని, అలాగే ఎస్ ఏ మ్యాథ్స్ టీచర్ ను ఇంచార్జి హెచ్ఎం గా వేయడం వలన విద్యార్థులకు మ్యాథ్స్ బోధనకు సమయం సరిపడడం లేదని, కావున మ్యాథ్స్ టీచర్ ను నియమించాలని పేర్కోన్నారు. ఇట్టి విషయంలో సానుకూలంగా స్పందించిన కడియం శ్రీహరి వెంటనే ఉపాధ్యాయులను భర్తీ చేయడం కోసం అడిషనల్ కలెక్టర్ కి వివరించి వెంటనే సమస్య పరిష్కారం చేయాలని కోరడం జరిగింది. సమస్య పరిష్కారం కోసం వెంటనే స్పందించిన కడియం శ్రీహరికి విద్యార్థుల తల్లిదండ్రులు దన్యవాదాలు తెలియజేశారు. కడియం శ్రీహరి గారిని కల్సిన వారిలో గుండేబోయిన సతీష్, చిలువేరు నగేష్, కొంతం యాదగిరి, పులిగిల్ల నాగరాజు, గాదె ఉపేందర్, నాయిని రామస్వామి, శాగ రాజు, వేల్పుల రాములు, ఎండి మహీమూద్ ఉన్నారు.



## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

**ఖమ్మం, (ప్రభాత సూర్యుడు)** : జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రిన్సిపాళ్ళతో, అదనపు కలెక్టర్ విద్యాలయాల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉండగా, ఇందులో 4775 మంది విద్యానభ్యసిస్తూ, వసతి పొందుతున్నారన్నారు. విద్యాలయాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు వుండరాదన్నారు. విద్యాలయాల లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ప్రిన్సిపాళ్లు తమ జాబ్ చార్ట్ ప్రకారం నడుచుకోవాలని, బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు షెడ్యూల్ ప్రకారం విద్యాలయాల తనిఖీలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కేజీబివి జిసిడివో భూలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సైలు గా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, (ప్రభాత సూర్యుడు)**:ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ....ఎస్సైలుగా పదోన్నతి పొందిన సిహెచ్. లింగయ్య, ఆర్. వెంకట రమణ, డి.బాలస్వామినాథం, ఎం. రామలింగా రెడ్డి లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%ౘ%ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలను వారి సేవలను మనసులో ఉంచుకోవాలి

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్








**ఖమ్మం, (ప్రభాత సూర్యుడు)** : సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవా లని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని, ఆనాడు 1877 లో సైన్యంలోని భారతీయులు, మనం బ్రిటిష్ వాళ్ళతో వుండం, మన దేశం తెచుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26తో రజతోత్సవం జరుపుకుంటుందని ఆయన అన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్,స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు సుబేదార్ మేజర్ మహబూబ్ సుభాని, జనరల్ సెక్రటరీ పి. కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ ఏ. సురేష్ బాబు, వింగ్ కమాండర్ సురేంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల బారిన పడి పోగొట్టుకున్న 3.4 లక్షలు గంట వ్యవధిలో ఫ్రిజ్

### - పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, (ప్రభాత సూర్యుడు)** : సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన గంటలో ఫిర్యాదు చేయడం వల్ల బాధితులకు మరింత వేగంగా వేలు జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల కాలంలో రోజుకో రకం సైబర్ మోసాలు వెలుగు చూస్తున్నాయని, సులభంగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు మోసాల బాట పట్టి మాయమాటలతో అమాయకులను నమ్మించి అందిన కాడికి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఆన్‌లైన్‌లో అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవటం కన్నా.. అప్రమత్తంగా ఉండటం ముఖ్యమని పెర్కొన్నారు. ఇటీవల నగరానికి చెందిన ఓ యువతి కి చెందిన ఇంస్టాగ్రామ్, వాట్సప్, టెలిగ్రామ్ అప్లికేషన్స్ లో వచ్చిన లింక్ ను క్లీక్ చేయడంతో రోజు వారిగా మూడు నుండి నాలుగు వేల రూపాయలు ఆదాయం వస్తుందని వచ్చిన మెసేజ్ నమ్మి విడతల వారిగా రూ. 3,43,000/- రూపాయలు పోగొట్టుకున్నారని, అయినప్పటికీ వేంటానే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో సైబర్ నేరగాళ్ల బ్యాంక్ ఖాతాలకు వెళ్లకుండా ఫ్రిజ్ చేయడం జరిగిందన్నారు. అనాధికార ఇన్వెస్ట్మెంట్ పోర్టల్, గిఫ్టులు, కేవైసీ అప్డేట్, క్యాష్ బ్యాక్ ఆఫర్లు,స్కీములు,లోన్లు, జాబ్, వీసా, లాటరీల పేరుతో సైబర్ నేరస్తుల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే మరో ఆలోచన లేకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్?కు ఫోన్ చేసి వివరాలు చెప్పిన లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ / పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా తెలియని నంబర్ల నుంచి మెసేజ్‌లు, కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని ఇంటర్నేషనల్ కాల్స్ లిఫ్ట్ చేయవద్దని, కొందరు కేటుగాళ్లు విదేశీ కోడ్ నంబర్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి కాల్స్ పట్ల అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. మెసేజ్‌లు, స్పామ్ కాల్స్ వస్తే వెంటనే బ్లాక్ చేయాలని సూచించారు.



## నూతన ఎస్సైని కలసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**దేవరుప్పుల, (ప్రభాత సూర్యుడు)** : దేవరుప్పుల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సృజన్ కుమార్ ను దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికిన దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సైని వారిని కలిసిన వారిలో మండల పార్టీ నాయకులు పులిగిల్ల వెంకన్న,నీలారపు వెంకన్న,సోషల్ మీడియా లొడాంగి అశోక్,ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేశ్,ఉప్పుల ఐలయ్య,తోటకూరి యాదయ్య,రామచంద్రు నాయక్,జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మాసంపల్లి సాత్విక్,తదితరులు.



## నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల, (ప్రభాత సూర్యుడు)**: దేవరుప్పుల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సృజన్ కుమార్ ను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.వారి వెంట బిఆర్ఎస్ నాయకులు గేమా నాయక్,దేవా నాయక్,దశరథ,యాదగిరి, అబ్బసాయిలు తదితరులున్నారు.



## ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

**మక్తల్, (ప్రభాత సూర్యుడు)**: రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి ఉంచారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,మొత్తం ఏడు మండలాలకుగానూ 147 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద దాదాపు 38 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. మక్తల్ ,మాగనూరు, క్రిష్ణ మండలాలకు చెందిన చెక్కులను మక్తల్ లో, ఉట్కూర్ లో ఆ మండలానికి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆస్పత్రిలలో అత్యాధునిక వైద్యం పూర్తి ఉచితంగా ఎల్ వోసీ రూపంలో పొందవచ్చని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ వోసీ లకు సంబంధించిన వాటికోసం ప్రత్యేకంగా అధికారి తిమ్మప్పను నియమించామని, నియోజకవర్గ ప్రజలు నేరుగా ఆ అధికారిని సంప్రదించాలని సూచించారు. త్వరలో మక్తల్ లో 150 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు గడ్డంపల్లి హనుమంతు, మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, కోళ్ళ వెంకటేష్, ఆనంద్ గౌడ్, బోయ రవికుమార్, శివరాం రెడ్డి, కావలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్, కున్ని నాగేందర్, కట్టా వెంకటేష్, నాగరాజ్, కావలి రాజేందర్, చందాపూర్ వెంకట్రాములు, ఓబ్లేశ్,అనుగొండ రమేష్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి తదితరులు పాల్గొన్నారు.

